TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు      తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 293 | సోమవారం జూన్ 30 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# జాతీయ పసుపు బోర్డు

## కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా



నిజామాబాద్: నలభై ఏళ్ల పసుపు రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పసుపు పంటకు నిజామాబాద్ రాజధానిలాంటిదని చెప్పారు.

"నా చేతుల మీదుగా పసుపుబోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణకు పసుపు బోర్డు కోసం భాజపా ఎంపీలు ఎంతో పోరాడారు. దీంతో తెలంగాణకు పసుపుబోర్డు ఇవ్వడమే కాదు.. దానికి ఛైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించాం. నిజామాబాద్ పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. పసుపు ఒక దివ్య ఔషధం. యాంటీ వైరల్, యాటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్‌గా పనిచేస్తుంది. 2030 నాటికి ఒక బిలియన్ డాలర్ విలువైన పసుపును మనం ఎగుమతి చేయాలి. ఈ బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ కల్పిస్తాం. ఇక్కడి పసుపు పంటకి జియో ట్యాగింగ్ చేస్తున్నాం. భారత్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు మేలు చేయాలని కృషి చేస్తున్నాం"అని కేంద్రమంత్రి అమిత్‌షా తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క.. ఎంపీలు అర్వింద్, కె.లక్ష్మణ్, పసుపు బోర్డు ఛైర్మన్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **మోడీ నెరవేర్చిన కల:** నలభై ఏళ్లుగా పసుపు రైతులు చూస్తున్న కలను ప్రధాని మోదీ నెరవేర్చారని అమిత్ షా అన్నారు.
- **రైతుల సంక్షేమానికి కట్టుబడి:** తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.
- **నిజామాబాద్ - పసుపు రాజధాని:** పసుపు పంటకు నిజామాబాద్ రాజధాని లాంటిదని పేర్కొన్నారు.
- **బీజేపీ కృషి:** తెలంగాణకు పసుపు బోర్డు కోసం బీజేపీ ఎంపీలు ఎంతో పోరాడారని, తెలంగాణ వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు.
- **పసుపు ఔషధ గుణాలు:** పసుపు ఒక దివ్య ఔషధమని, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్‌గా పనిచేస్తుందని వివరించారు.

## నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి



నిజామాబాద్: నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. "పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసింది. ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం.

2 లో

## రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం



2 లో

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు



2 లో

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం.. ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా



హైదరాబాద్: మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలను ఆదివారం హైడ్రా సిబ్బంది తొలగించారు. 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి వచ్చింది. సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారధినగర్ పేరిట 35 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. 1,533 గజాల స్థలాన్ని పార్క్‌గా చూపించారు. లేఅవుట్ వేసిన నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించారు. అధికారులను మేనేజ్ చేసి ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నారు. ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. 2లో..

## విపక్ష నేతలు సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారు:



హైదరాబాద్: ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వ ఉద్యోగలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్న ప్రభాకర్ విపక్ష నేతలపై మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష బాధ్యతలు వదిలి సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి రావాలని ప్రతిపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. భారాస పార్టీ గత పదేళ్లు నిరంకుశత్వంగా పరిపాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాసిందన్నారు.

## కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్



హైదరాబాద్: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ దిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చి చెప్పిన మీరు.. 2లో..

## ఆషాఢం పూజలు

## చల్లంగా చూడమ్మా..!

### గ్రామదేవతలకు మొక్కులు సమర్పణ




ఆషాఢమాసం మొదలైంది. ఆడపిల్లల హడావిడి అంతా ఇంతాకాదు.. పల్లెల్లో గ్రామ దేవతలకు మొక్కులు సమర్పించుకుంటున్నారు. చల్లంగా చూడమమ్మ తల్లి అంటూ అమ్మవారిని బోనం సమర్పిస్తూ పూజలు చేస్తున్నారు.
పల్లెల్లో గోరింటాకు చిగురిస్తోంది.. పట్టణాల్లో మార్కెట్లో అమ్ముతున్నారు. ఆషాఢంలో గోరింటాకుకు బాగా గిరాకీ ఉంటుంది. కొత్తగా పెళ్లైన ఆడపిల్లలు ఎప్పుడెప్పుడు ఆషాఢం వస్తుందా.. పుట్టింటికి వెళ్లి.. అమ్మ.. నాన్న.. తమ్ముడు.. చెల్లిలతో సరదాగా గడుపుదామా అనుకుంటారు. అలాంటి ఆషాఢం ఈ నెల 26 వ తేదీ నుంచి మొదలైంది. ఇదంతా ఓ లెక్కయితే... హైదరాబాద్? లో బోనాల శోభ సంతరించుకుంది. ఆషాఢమాసం వచ్చేసింది.. అడపా దడపా... తొలకరి జల్లులతో.. పచ్చని కోకను సింగారించుకున్న ప్రకృతి ఆషాఢమాసానికి స్వాగతం పలికింది. 2లో..

# సంపాదకీయం

## మార్చే యత్నం.. మారిన సీఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో మార్పు కనిపిస్తోంది. మంత్రులతో నిర్మొహమాటంగా వ్యవహరిస్తున్నట్టు చెబుతున్నారు. పార్టీ సమావేశాల్లో కూడా తన మనసులోని మాటను సూటిగా చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా ఆయా శాఖల పనితీరుపై సమీక్షలు మొదలెట్టారు. అదే సమయంలో మంత్రులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మంత్రులపైనే ఉంటుందని స్పష్టంచేస్తున్నారు.

..కొంత మంది మంత్రులు, నాయకులు పార్టీ అధిష్ఠానానికి ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు చేయడం ఎక్కువైంది. పరిస్థితి ఎంత దూరం వెళ్లిందంటే, రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మార్చడం అవసరమని కాంగ్రెస్ అగ్రనాయకత్వం అభిప్రాయపడేలా చేశారు. ఆయన నాయకత్వంలో స్థానిక ఎన్నికలకు వెళ్లలేమని ఫిర్యాదు చేశారు. ఎన్నికల నాటితో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బలహీనపడిందని చెప్పుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అలవాటు ప్రకారం అసంతృప్తులనే ప్రోత్సహించింది.

...నాయకత్వంలో లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి గానీ ఏకంగా నాయకత్వాన్నే మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని క్షేత్ర స్థాయి నుంచి కూడా పార్టీ అధిష్ఠానానికి అభిప్రాయాలు అందాయి. దీంతో రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మార్చాలన్న అభిప్రాయానికి పార్టీ అధిష్ఠానం స్వస్తి చెప్పింది.

కేసీఆర్ హయాంలో విచ్చలవిడిగా వేల సంఖ్యలో ప్రత్యర్థుల ఫోన్లను దొంగచాటుగా, అక్రమంగా విన్నప్పటికీ కేసీఆర్ ఓటమి నుంచి తప్పించుకోలేకపోయారు. ఇక నాకు సంబంధించినంత వరకు రెండేళ్ల కాల్ డేటా తెప్పించుకున్నారు. ఇది అమలులో ఉన్న చట్టాలు, నిబంధనలకు విరుద్ధం. మావోయిస్టులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారి జాబితాలో నా నంబర్ చేర్చారు. నా ఫోన్ మాత్రమే కాదు, మరికొందరు మీడియా యజమానుల ఫోన్లనూ ట్యాప్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌లో బాధితులకు న్యాయం జరగాలన్నా, నిందితులకు శిక్ష పడాలన్నా సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు చేయాలి. ఈ అరాచకానికి కర్త, కర్మ, క్రియ నాటి సీఎం కేసీఆర్ అన్నది అందరికీ తెలిసిందే. కేసీఆర్ అండ్ కో సేఫ్‌గా ఉంటారా? జైలుకు వెళతారా? అన్నది కాలమే చెప్పాలి!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో మార్పు కనిపిస్తోంది. ఏడాదిన్నర క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఇంత కాలంగా అనేక సందర్భాలలో టేకిట్ ఈజీ ధోరణి ప్రదర్శించారు. సహచర మంత్రులతో స్నేహపూర్వకంగా వ్యవహరించారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఈ క్రమంలో పలువురు మంత్రులు, అధికారులు అదుపు తప్పారు. ఫలితంగా ముఖ్యమంత్రికి ప్రభుత్వంపై పట్టు రాలేదన్న విమర్శలు వినిపించాయి. దీంతో రేవంత్‌రెడ్డి ఇటీవలి కాలంలో మంత్రులు, శాసనసభ్యులతో కొంత నిర్మొహమాటంగా వ్యవహరించడం మొదలుపెట్టారు. పార్టీపై, ప్రభుత్వంపై పట్టు సాధించే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ మార్పు అకస్మాత్తుగా వచ్చింది కాదు. ముఖ్యమంత్రిలో ఈ తెగింపు రావడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రిగా తన స్థానం పదిలం చేసుకోవాలని ఎందుకు నిర్ణయించుకున్నారు? అన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. ఆయనలో ఈ మార్పు రావడానికి సహచర మంత్రులతో పాటు సొంత పార్టీ నాయకులు, పార్టీ అధిష్ఠానం కూడా కారణమని స్పష్టమవుతోంది. ముఖ్యమంత్రిగా ఆయనకు తగినంత స్వేచ్ఛ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇబ్బందులపాల్జేసింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి మధ్య అంతరం ఏర్పడిందన్న వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్న ప్రచారం కూడా జరిగింది. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఉన్న సమయంలోనే రాహుల్‌గాంధీ ఆయనను కలుసుకోకుండా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలుసుకోవడం ఈ వార్తలకు బలం చేకూరింది. ఈ క్రమంలో పార్టీ అధిష్ఠానానికి మళ్లీ సన్నిహితం అవడానికి ఆయన తన వంతు ప్రయత్నం చేశారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం కొంత మెత్తబడింది. అయితే, అదే సమయంలో కొంత మంది మంత్రులు, నాయకులు పార్టీ అధిష్ఠానానికి ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు చేయడం ఎక్కువైంది. పరిస్థితి ఎంత దూరం వెళ్లిందంటే, రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చడం అవసరమని కాంగ్రెస్ అగ్రనాయకత్వం అభిప్రాయపడేలా చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫైర్ బ్రాండ్ లీడర్‌లా వ్యవహరించిన రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రిగా ఆ స్థాయిలో వ్యవహరించకపోవడం వాస్తవం. ఇందుకు అనేక కారణాలున్నాయి.

వాటిలో ప్రధానమైనది కాంగ్రెస్ అధిష్ఠానమే. కాంగ్రెస్ సంస్కృతిని అవగాహన చేసుకోవడానికి ఆయనకు కొంత సమయం పట్టింది. ముఖ్యమంత్రిగా అనేక పరిమితుల మధ్య పనిచేయవలసి వచ్చింది. అయినా కాంగ్రెస్ అధిష్ఠానం మనసెరిగి వ్యవహరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆయన నాయకత్వ ప్రతిభపై నీలినీడలు కమ్ముకున్నాయి. ముఖ్యమంత్రిగా ఉండి కూడా కొంత మంది మంత్రుల శాఖల్లో జోక్యం చేసుకోలేని విధంగా పార్టీ అధిష్ఠానం ఆరంభంలోనే ఆంక్షలు విధించింది. రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాలలో తొందరపాటు ప్రదర్శించారు. అందరూ తనవాళ్లే అన్నట్టుగా తన మనసులోని అభిప్రాయాలను అందరి ముందూ బయటపెట్టేవారు. దీంతో పార్టీలోని రేవంత్‌రెడ్డి ప్రత్యర్థులు తమ వ్యూహాలకు పదునుపెట్టారు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చాల్సిన అవసరం ఉందని పార్టీ అధిష్ఠానానికి నూరిపోశారు. ఆయన నాయకత్వంలో స్థానిక ఎన్నికలకు వెళ్లలేమని ఫిర్యాదు చేశారు. ఎన్నికల నాటితో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బలహీనపడిందని చెప్పుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అలవాటు ప్రకారం అసంతృప్తులనే ప్రోత్సహించింది. ఒక దశలో రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చే విషయం కూడా పార్టీ అధిష్ఠానం పరిశీలించింది. ఈ అభిప్రాయానికి వచ్చిందే తడవుగా ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగి అత్యంత గోప్యంగా అభిప్రాయ సేకరణకు పూనుకున్నారు.ఎంపిక చేసిన కొంత మందికి, ముఖ్యంగా ఎన్నికలకు ముందు, ఆ తర్వాత ఇతర పార్టీల నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరిన వారికి ఫోన్లు చేసి ముఖ్యమంత్రిని మారిస్తే ఎలా ఉంటుందంటూ ఆరా తీశారు. అయితే ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్ఠానానికి షాకింగ్ విషయాలు తెలిసొచ్చాయి. రాష్ట్ర నాయకత్వాన్ని మార్చాలన్న పిచ్చి ఆలోచన చేయొద్దు.. అలా చేస్తే ప్రభుత్వం నెల రోజుల్లోనే పతనమవుతుందని ఒక సీనియర్ ఎమ్మెల్యే కుండబద్దలు కొట్టారు. మారిస్తే ప్రభుత్వం ఒక్క రోజు కూడా మనుగడ సాగించలేదు అని మరో సీనియర్ నాయకుడు కూడా తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతోనే తాను ప్రతిపక్ష పార్టీ నుంచి గెలిచి కూడా కాంగ్రెస్‌లో చేరానని, రేవంత్‌రెడ్డే లేకపోతే మేం ఈ పార్టీలో ఎందుకుంటామని మరో ఎమ్మెల్యే స్పష్టంచేశారు.

నాయకత్వంలో లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి గానీ ఏకంగా నాయకత్వాన్నే మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని క్షేత్ర స్థాయి నుంచి కూడా పార్టీ అధిష్ఠానానికి అభిప్రాయాలు అందాయి. దీంతో రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చాలన్న అభిప్రాయానికి పార్టీ అధిష్ఠానం స్వస్తి చెప్పింది. ఈ విషయం ముఖ్యమంత్రికి తెలుసో లేదో తెలియదు గానీ ఆయన మాత్రం గేరు మార్చాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇటీవలి కాలంలో ఆయనలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

## కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా అని అమిత్‌షాను ప్రశ్నించారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించాలన్నారు.

"ఢిల్లీలో కాంగ్రెస్‌తో భాజపా కుస్తీ.. తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్లుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న భారాసను ఒంటరిగా ఎదుర్కోలేక.. రేవంత్‌ను భాజపా పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదా? గతంలో ప్రధాని మోదీ వచ్చినప్పుడు ఏకంగా రాహుల్-రేవంత్ కలిసి ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కానీ, దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు.

ప్రధానిగా మోదీ, కేంద్రమంత్రిగా మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ దిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్రం అడ్డుకట్ట వేయలేదా? దేశంలో నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలక పాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. 8 మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా భాజపా చేస్తున్న అన్యాయన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు.

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి? సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా? పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా.. నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తి పలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా? కేంద్రంలో అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న భాజపా తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు"అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం.. ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంతో సాయిసారథి నగర్ వాసులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి.. ఇవాళ ఆక్రమణలు తొలగించారు. 60 ఏళ్ల పోరాటం ఫలించిందని స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లంగా చూడమ్మా..!

## గ్రామదేవతలకు మొక్కులు సమర్పణ

మొదటిపేజీ తరువాయి




విశ్వావసునామ సంవత్సరం ( 2025) జూన్? 26 నుంచి నెల రోజుల పాటు ఆషాఢమాసం కొనసాగుతోంది.

తెలంగాణవ్యాప్తంగా బోనాల పండుగను మస్తు సంబురంగ చేసుకుంటున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో శ్రావణం దాకా సంబురాలు జరుపుకుంటారు. కొత్త కోడలు ఆషాఢంలో అత్తగారింట్లో ఉండకుండా పుట్టింటికి వెళతారు. ఆడవాళ్లు అరచేతిలో గోరింటాకు పెట్టుకుని చూసుకుని మురిసిపోతారు.

ఆషాఢం జులై నెల 24 తో ముగుస్తది. ఈ మాసంలో కొన్ని ప్రత్యేక పండుగలు జరుపుకుంటారు. హైదరాబాద్‌లో ఈ రోజు ( జూన్? 29) గోల్కొండ బోనాలు ప్రారంభమైనాయి. . హరిబౌలిలోని అక్కన్న, మాదన్నల ఆలయంలో బోనాలు సమర్పిస్తారు.

గ్రామాల్లోని ఇళ్లన్నీ బంధువుల రాకతో, ఇంటి పరిసరాలన్నీ పచ్చని మామిడి తోరణాలతో కళకళలాడుతాయి. గ్రామ దేవతలకు పూజలు జరుగుతాయి. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని అందరు ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్తగా పెండ్లైన జంటలను ఆషాఢ మాసంలో ఒకచోట ఉండనియ్యరు. ఆషాఢమాసం పోయి శ్రావణమాసం వచ్చాక బిడ్డకు సారె పెట్టి సాగనంపడం సంప్రదాయంగా కొనసాగుతున్న ఆచారం..

# నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

మొదటిపేజీ తరువాయి

నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండి. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం..

తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భాజపా విజయం ఖాయమైందని తెలుస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నాం. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయి. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుంది. భారాస సర్కార్ అవినీతికి పాల్పడిందా? లేదా? ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసింది. తెలంగాణలో భారాస పోయింది.. కానీ, అవినీతి పోలేదు" అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

# రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్: నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రసంగించారు.

"పసుపు బోర్డు కోసం ఇందూరు రైతులు గల్లీ నుంచి దిల్లీ వరకు పోరాటం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను దిల్లీలో పసుపు అర్వింద్ అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా ఆదేశాలతో నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేశారు. దీంతో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్ వ్యక్తినే నియమించారు. రైతును రాజు చేయాలనేది గత నినాదం. రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం. రైతులంతా మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి.. అండగా ఉండాలి. తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. భాజపాకు ఒక్కసారి అవకాశమివ్వండి" అని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన చేసిన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు తెలంగాణ ప్రజలు, రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ కో-ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హోంశాఖ మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. నేషనల్ కో-ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్‌కి సంబంధించిన బ్రాంచ్ ఆఫీస్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయబోతున్నట్లు అమిత్‌షా వెల్లడించారని చెప్పారు.

"భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు వాటిని అమలు చేయాలని భాజపాను అడుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాది కాదు. కేవలం భాజపా ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాత్రమే మాది. కాంగ్రెస్ హామీలను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు?కిషన్‌రెడ్డి ఏం తెచ్చారనే విచిత్ర వాదన వినిపిస్తోంది. అధికారంలో కాంగ్రెస్ నేతలు ఉండి హమీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వేయడం ఏంటి? ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నా"అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ట్రకోమా రహిత దేశంగా భారత్: మోదీ

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ట్రకోమా రహిత దేశంగా భారత్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. మోదీ 123వ మన్‌కీ బాత్ ఎపిసోడ్ నేడు ప్రసారమైంది. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను అభినందించారు. జూన్ 21న జరిగిన యోగాడే కార్యక్రమాల్లో దేశ, ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది పాల్గొన్నారన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేట మరింత విస్తరిస్తోందన్నారు. చాలా మంది ప్రజలు యోగాను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.



దేశంలో ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు.. న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని మోదీ తెలిపారు. నాడు జార్జిఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించారన్నారు. కానీ, భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో.. ఎమర్జెన్సీ తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించినవారు ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ వంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలన్నారు.

ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. దేశంలోని చిన్నారులకు వీరు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్‌నెస్, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాని సూచించారు.

మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని అభినందించారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దీని ప్రత్యేకతన్నారు. ఇక తెలంగాణ భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో బౌద్ధక్షేత్రాలకు విదేశాల్లో అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. అందరూ తమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు అభినందనలు తెలిపారు.

# ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును ఏర్పాటు చేశాం

- కార్యాలయ ప్రారంభోత్సవ సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా
- అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి చేస్తామని వెల్లడి
- పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- హాజరైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29**

తెలంగాణ ప్రాంత పసుపు రైతులకు చేసిన వాగ్దానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతు బిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు. నిజామాబాద్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి అనసూయ సీతక్క, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మన్ భవాని, ఇతర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సంరంభంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వెలిబుచ్చారు. ఆహార పదార్థాలలోనే కాకుండా, శుభ కార్యాలలో, ఔషధ తయారీలలో విరివిగా వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోందని, అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్ లో పసుపు బోర్డును నెలకొల్పారని అన్నారు. నిజానికి 2023 లోనే బోర్డు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం పసుపు బోర్డు ప్రకటన చేసిందని, ఇప్పుడు బోర్డు కార్యాలయాన్ని కూడా ప్రారంభించిందని అమిత్ షా వెల్లడించారు. పసుపు సాగు ద్వారా యావత్ దేశంలోని ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతూ, దేశ సమృద్ధికి పాటుపడుతున్న పసుపు రైతులకు అండగా నిలవాలని సంకల్పంతోనే కేంద్రం బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోనే అత్యధికంగా నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాలలో పసుపు పంట సాగు చేస్తున్నారని అమిత్ షా గుర్తు చేశారు. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ పసుపు రైతులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదని అన్నారు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే క్వింటాలుకు అదనంగా కనీసం రూ. 7000 వరకు ఎక్కువ ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మార్కెటింగ్, ఎగుమతులు, బ్రాండింగ్ వంటి వాటిని మెరుగుపరచడం జరుగుతుందని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. 2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక మిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా వెల్లడించారు. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు భారత్ ఆర్గానిక్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత పసుపు రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థల శాఖలను నిజామాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

### పసుపు రైతుల కల నెరవేర్చిన కేంద్రానికి ధన్యవాదాలు : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ట మరింతగా ఇనుమడిస్తుందని, పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ బోర్డు ఏర్పాటు పసుపు పంట ఎగుమతులు, ఆధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్ వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో బోర్డు ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలను కేంద్రం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని వెల్లడించారు. అంతకుముందు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ, నిజామాబాద్ లో నెలకొల్పిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి పసుపు రైతుల పక్షాన ధన్యవాదాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం









**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29 :**

నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హోం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అందించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు కే.లక్ష్మణ్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు అమిత్ షాకు సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హోం మంత్రి వినాయక నగర్ చేరుకుని నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుండి కాన్వాయ్ ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పసుపు బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ బలవన్మరణానికి దిగ్భ్రాంతి

- పూర్వ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29 :**





ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ రీడర్, జర్నలిస్ట్ వోటార్కర్ స్వేచ్ఛ (40) శుక్రవారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ఆర్టీసీ క్రాస్ రోడ్డు జవహర్ నగర్ షాలం లతా నిలయం లోని పెంట్ హౌస్ లో నివాసం ఉంటున్న స్వేచ్ఛ ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పూర్వ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్ ఆదివారం మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ స్వేచ్ఛ తల్లిదండ్రులు రాంనగర్ లో నివాసం ఉంటున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేయగా తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘం లో పనిచేస్తున్నారు. స్వేచ్ఛ న్యూస్ రీడర్ గా, ప్రెసెంటర్ గా, యాంకర్ గా పలు న్యూస్ ఛానల్ లలో పనిచేశారని అన్నారు. డిజిటల్ కంటెంట్ క్రియేటర్ గాను స్వేచ్ఛ గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్ గా ఎన్నికయ్యారని తెలిపారు. చిన్న వయసులో యాంకర్ స్వేచ్ఛ బలవన్మరణానికి పాల్పడడం పట్ల కంకణాల రాజేశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాహనానికి ప్రమాదం

**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 29 :**

శనివారం కోరుట్ల, మెట్పల్లిని సందర్శించి, తిరుగు ప్రయాణంలో రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ కుమార్ వాహనం ఆర పేట వద్ద రోడ్డు ప్రమాదానికి గురికాగా.. జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేసిన టీపీసీసీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి విజయ్ ఆజాద్.ఆదివారం కరీంనగర్ లోని ఒక సమావేశంలో పాల్గొన్న మంత్రి గారిని స్వయంగా కలిసి జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, సానుభూతి తెలిపారు. ఆయన వెంట సీనియర్ న్యాయవాది సురభి అశోక్, నాయకులు ఎండి రైసోద్దిన్ కాజా అజీమ్, కెసిఆర్, కంతి హరికుమార్ తదితరులు ఉన్నారు.



# అక్రమ అరెస్టులకు ఖండన సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29 :**




కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాలో సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా నిన్న రాత్రి అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బందించారని దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బిజెపి ఎంపీ అరవిందు మరియు ఎన్నికల సందర్భంగా హోం శాఖ మంత్రి అమిత్ షా బీజేపీ కేంద్ర నాయకులు ఇచ్చిన హామీలను అమల్జర్పటంలో శ్రద్ధచూపాల్సింది పోయి ప్రారంభించిన పసుపు బోర్డు నే మరొకసారి ప్రారంభించాలి అని రావడం ప్రజలను మభ్యపెట్టమవుతుంది తప్ప మరొకటి కాదని జిల్లాలో విమానాశ్రయం కోసం అనేక సంవత్సరాలుగా డిమాండ్ ఉన్నప్పటికీ దాన్ని పరిష్కరించటం లేదని అదే విధంగా బోధన్ టు బీదర్ ఆర్మూర్ టు ఆదిలాబాద్ రైల్వే లైన్ల ఏర్పాట్లు ఒక్క అడుగు ముందుకు వేయలేదని మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించటానికి ఆలోచించకపోగా ప్రశ్నించే పార్టీ నాయకులను కార్యకర్తలను జైల్లో నిర్బంధించటం ఏ రకంగా ప్రజాస్వామ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు

# రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 29 :**





మేడిపల్లి మండలం రజక వృత్తిదారుల సంఘం జనరల్ బాడీ సమావేశం మేడిపల్లి లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య హాజరై మాట్లాడుతూ మేడిపల్లి మండలం అనేక గ్రామాలలో నేటికి రజకులు వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని వృత్తిదారులు పేదరికంలో మగ్గుతున్నారని తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వం రజకులకు మోడరన్ దోబీఘట్లు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ ద్వారా వృత్తిదారులకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రజక ఆత్మగౌరవ భవన స్థలాన్ని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి స్థలాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. రజక ఫెడరేషన్ కు వెంటనే ప్రభుత్వం పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని, ఉచిత విద్యుత్తు పథకం పెండింగ్ బిల్లులు ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆశయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చౌదరం సుభద్ర, జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర్ జిల్లా సహాయ కార్యదర్శి సట్టు రవి, జ్యోతి దుర్గయ్య జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య నూతన మండల కమిటీని ప్రకటించారు. మేడిపల్లి మండల రజక వృత్తిదాల సంఘం అధ్యక్షులుగా అంబే చక్రపాణి నియమించారు. ముఖ్య సలహాదారులుగా కలుకూరి ఎల్లయ్య,కమిటీ ఉపాధ్యక్షులు, బోడుపల్ బిక్షపతి, పర్వతపూర్ మహేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా అంబే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోరుకంటి నరేందర్, ప్రచార కార్యదర్శిగా అంబే కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గోరుకంటి కృష్ణ, కార్యదర్శి గుండేపూరి నరేష్, మహిళా కన్వీనర్ దానాల భారతి, ధనలక్ష్మి ,అండాలు మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా నూతన మండల కమిటీని ఈ సందర్భంగా ప్రకటించడం జరిగింది.

# పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 29 :**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో. ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో. ఆదివారం లబ్ధిదారులకు 46 లక్షల రూపాయలు విలువ గల 46 కళ్యాణ లక్ష్మీ చెక్కులను,34 లక్షల 58 వేల 500 రూపాయల విలువ గల 117 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
మంజూరు అయిన సీఎం
సహాయ నిధి,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో
మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా
మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర
ఖజానాను ఖాళీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో
పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నదన్నారు.
మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు రానివారు అధైర్య
పడొద్దని వారికి రెండో విడతలో ఇస్తామని హామీ ఇచ్చారు.
సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా అర్హులైన
వారందరికీ పథకాలు అందజేస్తామని,వివిధ సమస్యలతో
అధికారుల దగ్గరికి వచ్చే ప్రజలకు
అధికారులు
జవాబుదారిగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని
సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ
సంతోష్, మండల ప్రత్యేకాధికారి కిషోర్, ఎమ్మార్వో
వరందన్, ఎంపీడీఓ రామ్ రెడ్డి, ఎంపీవో సురేష్ రెడ్డి,
ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు
నిశాంత్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి మన వెలుగు 29 :**
నిజామాబాద్ రూరల్ క్యాంప్ ఆఫీస్ లో నిజామాబాద్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నూతన జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ..నిజామాబాద్ రూరల్ మండలంలోని గిరిజనులం దరు నాకు ఎంతో అభిమానం అని అన్నారు. ప్రతి మండలంలోని తండావాసులు నాపై అభిమానంతో మెజారిటీ ఓట్లు వేసి గెలిపిం చారాని అన్నారు. మీకు అవసరమైన బంజారా భవనాన్ని కట్టుకోవడానికి నిధులు, స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఆలిండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కేతావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు అమర్ సింగ్ తిలవత్ ఆల్





ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్ సింగ్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్ నిజాంబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రు నాయక్ ఎన్నికల్లో పాల్గొనడం జరిగింది.నూతన కమిటీ గా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులు మూడ్ బాబు రామ్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా కొర్ర గంగాధర్ నాయక్ కోశాధికారిగా దియావత్ శంకర్ నాయక్ ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్ చందర్ నాయక్ కేతావత్ ప్రకాష్ నాయక్ మూడ్ తారాచంద్ మలవత్ రాములు నాయక్ జిల్లా కార్యదర్శిలు బాదావత్ బలరాం నాయక్ జరుపల భీమ్లా నాయక్ జాదవ్ గణేష్ నాయక్ జిల్లా సంయుక్త కార్యదర్శి బానోత్ జీవన్ మాలవత్ రమేష్ నాయక్ ధరం సోద్ మోహన్ నాయక్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా అడ్వైజర్ సంగు నాయక్ సోషల్ మీడియా ఇంచార్జ్ కేతావత్ సురేష్ నాయక్ కమిటీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి , మాజీ ఎంపీపీ యాదగిరి,జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, శివాజీ నాయక్ ,చందర్ నాయక్, రవి నాయక్, మోజీరా నాయక్, రవి నాయక్, జీవన్ నాయక్, మోహన్ నాయక్, రూప్ సింగ్ మోహన్లాల్ ,బాలసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీ ని పునరుద్దరణ చేయాలి

**- కేంద్ర మంత్రి అమిత్ షా**
**వినతిపత్రం అందజేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29**
నిజామాబాద్ నగరంలో ఉన్న సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ ని పునరుద్దరణ (రీ స్టార్ట్ ) చేయాలనీ కేంద్ర హెూం శాఖ, సహకార మంత్రి, గృహ మంత్రి అమిత్ షా కు వినతి పత్రం అందజేయడం జరిగింది.
తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ మాత్రమే సహకార చక్కెర కర్మాగారం అని ఈ రకమైన నోటీసుకు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ కర్మాగారం 1958 లో స్థాపించబడింది. మరియు 1962 నుండి పనిచేయడం ప్రారంభించిందని, 126 గ్రామాల నుండి 23,216 మంది వాటాదారులను కలిగి ఉందని తెలిపారు. ఈ కర్మాగారం 2005 నుండి కార్యకలాపాలను ఆపివేసిందని, ఈ కర్మాగారం నిజామాబాద్ జిల్లాలోని సారంగపూర్ వద్ద 92.12 ఎకరాల




భూమిలో ఉందని విద్యుత్ శక్తి, నీరు, రహదారి, రైలు కనెక్టివిటీ వంటి అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉందని అమిత్ షా కు వివరించడం జరిగింది.
ఈ కర్మాగారం 1,250 టిసిడి సామర్థ్యాన్ని కలిగి ఉందని, దాని పూర్తి సామర్థ్యాన్ని తీర్చడానికి, దీనికి 1,62,500 మీటర్లు అవసరం వీటిని మనం 5,000 ఎకరాల చెరకు పొలాల నుండి పొందవచ్చని తెలిపారు. ఫ్యాక్టరీ జోన్లో సగటు దిగుబడి ఎకరానికి 35 %మీ%.(ఎం టి) ప్రస్తుతం, ఫ్యాక్టరీ జోన్లో చెరకు ప్రాంతం 200 ఎకరాలు మరియు సాగుదారులు గాయత్రీ షుగర్స్ లిమిటెడ్, కామారెడ్డి యూనిట్ కు చెరకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. ఇది సుమారు 90 కి.మీ.దూరంలో ఉందని, రైతులపై రవాణా భారం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు.
కో అపరేటివ్ సహకార పరిశ్రమలను పునరుద్ధరించడానికి కేంద్ర భారత ప్రభుత్వం 3,000 కోట్ల రూపాయలను ప్రకటించినందున, ఫ్యాక్టరీ జోన్ ప్రాంతంలో 5,000 ఎకరాల వరకు చెరకును పెంచడానికి రైతులు సిద్ధంగా ఉన్నందున, ఎన్సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీని పునరుద్ధరించవచ్చని, నీటిపారుదల, చెరుకు హార్వెస్టర్లను రైతులకు మంజూరు చేయాలని, చెరకు ప్రాంతాన్ని, దిగుబడిని మెరుగుపరచడానికి ప్రతిపాదించాలని కోరారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో సహ–తరం ప్లాంట్, డిస్టిలరీలను కూడా స్థాపించవచ్చని అమిత్ షా కు తెలిపారు.
నిజామాబాద్ జిల్లాకు చెందిన సారంగపూర్ నిజామాబాద్ కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ యొక్క పునరుజ్జీవనం కోసం పై ప్రతిపాదనన నిజామాబాద్ జిల్లా వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉందని కేంద్రమంత్రికి తెలిపారు.

# వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ నిజామాబాద్ లో ఏర్పాటూ**
**- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29**
వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా, అత్యాధునిక వైద్య విధానంతో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజమాన్యం
సుమన్ గౌడ్, వివేకానంద రెడ్డి, అసద్ ఖాన్, నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ముందర





ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్, నూడ చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి, హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.
హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, గైనాలజీ, ఈ ఎన్ టీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం నిజామాబాదులో అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెల్నెస్ హాస్పిటల్,ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషం

**- హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా, అత్యాధునిక వైద్యం**
**- నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29**
వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి అన్నారు.
సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు .ఈ సందర్భంగా అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ..
హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా, అత్యాధునిక వైద్య విధానంతో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.
హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, గైనాలజీ, ఈ ఎన్ టీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం నిజామాబాదులో అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.

### మా ఆసుపత్రి ప్రత్యేకతలు ఇవే:

నిజామాబాద్ లో మొదటిసారి ఐవియుఎస్,టెక్నాలజీ,3–ఇన్–1 సీమెన్స్ క్యాథ్ ల్యాబ్
ద్వార 99% ఖచ్చితత్వంతో హృదయ నాళాల లోపాల గుర్తింపు – హృదయం, మెదడు, రక్తనాళాల చికిత్సలు అన్నీ ఒకే ల్యాబ్లో, అత్యాధునిక జర్మన్ టెక్నాలజీతో అందుబాటులో ఉందని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు అత్యాధునిక గ్యాస్ట్రో సెటప్ టెక్నాలజీ తో పిఓఈఎం ప్రక్రియతో కత్తిరింపు లేకుండా, నొప్పిలేని చికిత్సతో అదే రోజు డిశ్చార్జ్ అవకాశం ఉంటుందన్నారు.న్యూరో మైక్రోస్కోప్ ద్వారా మెదడు ఆపరేషన్లలో 0.1ఎంఎం భాగాలు కూడా స్పష్టంగా కనిపించి, ప్రమాదం తగ్గించి విజయం పెరుగుతుందని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు ఎఫ్ 4కే లాపరోస్కోపీ సెటప్,సింగిల్ పోర్ట్ సర్జరీ ద్వారా అధునాతన విధానంలో పెద్ద ఆపరేషన్లు, తక్కువ మచ్చలు, వేగంగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు.

### ఆసుపత్రి ప్రత్యేకతలు ఇవే:

దక్షిణ భారతదేశంలోనే అత్యాధునిక సదుపాయాలుహైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదు తక్కువ ఖర్చుతో ప్రపంచ నాణ్యత వైద్యం 30o వైద్య విభాగాలు ఒకే కేంద్రంలో ఇంటర్నేషనల్ జెసిఐ అక్రిడిటేషన్ వచ్చే సంవత్సరం సీనియర్ సిటిజెన్స్కి, మెంబర్షిప్ కార్డ్ ఉన్నవారికి ప్రత్యేక రాయితీ ఏఐఐఎంఎస్ మరియు దేశంలో పేరొందిన మెడికల్ కళాశాలలలో శిక్షణ పొందిన వైద్యులు

# మంత్రి సీతక్కకు వినతి పత్రం

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అటవీశాఖ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలని**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29 :**
నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో మల్యాల గోవర్ధన్ ధ్యారంగుల కృష్ణ, రాజారాం లు కలిసి స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షులు మల్యాల గోవర్ధన్ సమస్యలను వివరించారు, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో
గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2005 సంవత్సరంలో పలు దఫాలుగా నాగారం ప్రాంతంలో వేలాది మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో వ్యక్తిగత ఇండ్లు మంజూరు చేయకపోగా ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయలేదని, పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను నిర్లక్ష్యం చేయడంతో ఖాళీ స్థలాలుగానే ఉంచుకోవడం జరిగిందని అన్నారు,
తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్నారు, కానీ ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చిన తర్వాత కూడా అటవీశాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్లను అడ్డుకొని నిర్మించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, గత 20 ఏళ్లుగా రెవెన్యూ భూమిగా ఉన్నదాన్ని , ప్రస్తుతం ఇది అటవీ భూమి అంటూ సర్కులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు, సర్కులర్ లో బహుజన కాలనీ, దొడ్డికొమురయ్య నగర్, 300 క్వార్టర్స్, అసద్ బాబా నగర్, పెయింటర్ కాలనీ, ధర్మపురి హిల్స్ కాలనీలలో ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దు అంటూ అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు, ఈ ప్రాంతంలో నిరుపేదలు వేలమంది స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నప్పటికీ ఇటువంటి చర్యలకు పాల్పడితే ఇందిరమ్మ ఇళ్లకు ప్రజలను దూరం చేయడమే అవుతుందని అన్నారు, అటవీశాఖ అధికారులు బహుజన కాలోని, దొడ్డి కొమరయ్య నగర్, 300 క్వార్టర్స్, అసద్ బాబా నగర్, పెయింటర్ కాలనీ ధర్మపురి హిల్స్ కాలనీ, ప్రజల పై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని, సమస్య పరిష్కారానికి అటవీశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కు ఘన స్వాగతం

**- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి జిల్లా ఇంచార్జి ఘన స్వాగతం పలికారు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29 :**
నిజామాబాద్ జిల్లా ఇంచార్జి సీతక్క, మంత్రి తుమ్మల కు కలిసి స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి తో పాటు ఏం సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, టిపిసిసి డెలిగేట్,నిర్మల్ జిల్లా పరిశీలకుడు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాధర్, చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయము ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు బస్వా గార్డెన్స్ లో పసుపు రైతులతో జరిగే జాతీయ పసుపు బోర్డు



ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. నూతనంగా జిల్లా ఇంఛార్జి మంత్రిగా నియమితులైన తర్వాత మొదటి సారి జిల్లాకు విచ్చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పుష్ప గుచ్చం అందించి ఆహ్వా నించారు.

# పదవీ విరమణ బాధ్యతల నుండి తప్పించి బందాలను బలపరుస్తుంది

**- ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా**
**- పదవీ విరమణ చేసిన ఏఎస్ఐ కి ఘనంగా సన్మానం**



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 29 :**
పదవీ విరమణ వృత్తిలోని బాధ్యతల నుండి తప్పించి బందాలను బలపరుస్తుందని ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా అన్నారు.జగిత్యాలజోనల్ ఇంటలిజెన్సీ కార్యాలయంలో పనిచేస్తున్న ఇంటెలిజెన్స్ ఏఎస్సై సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇటీవల పదవీ విరమణ చేయగా ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో మెజారిటీ కాలం బాధ్యతల నిర్వహణలో ఒత్తిడితో గడుస్తుందని సుదీర్ఘ కాలం నిబద్ధతతో పనిచేసి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన సూచించారు.కరీంనగర్ రీజినల్ అధికారి, ఇంటెలిజెన్స్ జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్ మాట్లాడుతూ పదవి విరమణ కేవలం ఉద్యోగ జీవితానికేనని పదవి విరమణ అనంతరం కుటుంబాలతో సుఖంగా గడపాలని అన్నారు.అనంతరం పదవి విరమణ చేసిన ఏ ఎస్సై సుధాకర్ రెడ్డి దంపతులను ఇంటెలిజెన్స్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఇంటెలిజెన్స్ జగిత్యాల జోనల్ పరిధిలో పనిచేసి ఇటీవల బదిలీ పై వెళ్లిన హెూంగార్డు పి. శ్రీనివాస్ ను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ.వెంకటయ్య, ఇంటెలిజెన్స్ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్, కార్యాలయ సిబ్బంది బి. వెంకటేశ్వర్లు, మొహమ్మద్ రియాజ్,ధర్మపురి,కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జులు మరియు ఫీల్డ్ అధికారులు, సిబ్బంది


సమంత

# నెటిజన్లకు సమంత సవాల్

నటిగా, నిర్మాతగా రాణిస్తూనే అందం, ఆరోగ్యం గురించి సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకుంటుంటారు సమంత. ఫిట్‌నెస్ విషయంలో మానసికంగానే కాదు, శారీరకంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. ఇటీవల ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. నటి శ్రీలీలతో కలిసున్న ఫొటోలపై పలువురు నెటిజన్లు "సన్నగా అయిపోయావు, అనారోగ్యంగా కనిపిస్తున్నావు' అంటూ కామెంట్లు చేశారు. దీనిపై సమంత ఇన్‌స్టా స్టోరీలో ఒక వీడియో షేర్ చేసి నెటిజన్లకు ఓ సవాలు విసిరారు. దాన్ని పూర్తి చేయని పక్షంలో తనని ఆ విధంగా కామెంట్ చేయొద్దన్నారు. ఇందులో ఆమె జిమ్‌లో పుల్ అప్స్ చేస్తూ కనిపించారు. "డీల్ కుదుర్చుకుందాం. ముందుగా మీరు ఇందులో నేను చేస్తున్న విధంగా కనీసం మూడు పుల్ అప్స్ చేసేవరకూ సన్నబడ్డావు, ఆరోగ్యం బాలేదా లేదా ఇతర చెత్త కామెంట్స్ నాపై చేయొద్దు" అని సమంత రాసుకొచ్చారు.


**12వ శతాబ్దం నాటి కథతో రక్త్ బ్రహ్మాండ్**

త్వరలో సమంత'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' సిరీస్ రాబోతున్న సంగతి తెలిసిందే. రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ సిరీస్ ఆగిపోయిందంటూ వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయంపై దర్శకులు స్పందిస్తూ 'ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రధాన సన్నివేశాల షూటింగ్‌ను పూర్తి చేశాం. దీని తర్వాత భారీ అవుట్‌డోర్ షెడ్యూల్‌ను ప్లాన్ చేశాం. ఇందులో ఎక్కువగా యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నాం. 10, 12 శతాబ్దాల మధ్య జరిగే పీరియాడికల్ డ్రామా ఇది. కానీ ఆధునిక టేక్‌తో రూపొందిస్తున్నామ"ని తెలిపారు.

# వీరమల్లు ట్రైలర్ ఆరోజే

'హరి హర వీరమల్లు'గా సినీప్రియుల్ని పలకరించనున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ పాన్ ఇండియా చిత్రం జులై 24న థియేటర్లలోకి రానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా జులై 3న ట్రైలర్ విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని చిత్ర బృందం శనివారం ప్రకటించింది. 17వ శతాబ్దం నాటి మొఘలుల సామ్రాజ్యంలో జరిగే ఆసక్తికర కథతో రూపొందిన చిత్రమిది. పవన్ ఇందులో ధర్మం కోసం పోరాడే యోధుడిగా అలరించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులుగా వ్యవహరించగా.. ఎం.ఎం.కీరవాణి సంగీతమందించారు. ఎ.ఎం.రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మించారు.


పవన్ కల్యాణ్


రణ్‌వీర్ సింగ్

# 'అవెంజర్స్' తరహా సినిమాలో రణ్‌వీర్?

'స్త్రీ', 'భేడియా', 'ముంజ్య' లాంటి విజయవంతమైన హారర్ కామెడీ చిత్రాలను అందించింది నిర్మాణ సంస్థ మడాక్ ఫిల్మ్స్. ఇప్పుడీ సంస్థతో ఓ హారర్ సినిమా కోసం బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ చేతులు కలిపినట్లు తెలుస్తోంది. ఇందులో ఆయన సరసన మానుషి చిల్లర్ నటించనున్నట్లు సమాచారం. "కొంత కాలంగా దినేశ్ విజన్‌తో తన తదుపరి ప్రాజెక్టు కోసం చర్చలు చేస్తున్నారు రణ్‌వీర్. ఆయన కోసం మడాక్ హారర్ యూనివర్స్‌లో 'అవెంజర్స్' తరహా చిత్రాన్ని తీర్చిదిద్దాలని సన్నాహాలు చేస్తోంది చిత్రబృందం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఆయనకు ఇదే తొలి హారర్ సినిమా కానుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# నిన్ను కొట్టను, తిట్టను.. ఒక్కసారి వచ్చి కలువు: లారెన్స్



'విక్రమార్కుడు'లో బాలనటుడిగా కనిపించి ప్రేక్షకులను అలరించాడు రవి రాథోడ్. సెట్ వర్క్స్ చేస్తూ జీవితాన్ని గడుపుతున్న అతడు గతంలో ఓ ఇంటర్వ్యూలో రాఘవ లారెన్స్ గురించి మాట్లాడాడు. దీనిపై తాజాగా లారెన్స్ స్పందించారు."ఈ వీడియో చూసి నా హృదయం తరుక్కుపోయింది. 'మాస్' సినిమా షూటింగ్‌లో తనని కలిశాను. అప్పట్లో ఓ స్కూల్‌లో చేర్పించాను. కాకపోతే ఏడాది తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాడని చెప్పారు. అతడిని కలిసేందుకు ఎంతో ప్రయత్నించా. ఇన్నేళ్ల తర్వాత అతడిని చూస్తుంటే భావోద్వేగంగా ఉంది. అలా, చెప్పకుండా వెళ్లిపోయినందుకు నేను కోప్పడతానేమోనని భయపడుతున్నట్లు ఇంటర్వ్యూలో చెప్పాడు. నిజం చెప్పాలంటే, నిన్ను కొట్టను, తిట్టను. కేవలం ఒక్కసారి చూడాలని మాత్రం ఉంది. దయచేసి నన్ను వచ్చి కలువు. నీకోసం ఎదురుచూస్తుంటా" అని లారెన్స్ పేర్కొన్నారు.

**'కాంటా లగా' ఫేమ్ షఫాలీ మృతి.. కారణమిదేనా..?**

రవి రాథోడ్ బాల నటుడిగా 50కి పైగా చిత్రాల్లో నటించాడు. 'విక్రమార్కుడు'లో ఓ సరదా సీక్వెన్స్‌లో కనిపించి ప్రేక్షకులను అలరించాడు. అవకాశాల వేటలో తాను అలసిపోయానని.. అందుకే సెట్ వర్క్స్ చేస్తున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. కొన్నేళ్ల క్రితం తల్లిదండ్రులు మృతి చెందారని.. స్నేహితులతో కలిసి ఉంటున్నానన్నాడు. అనంతరం రాఘవా లారెన్స్ గురించి చెబుతూ.. ఆయన తనని దత్తత తీసుకున్నారని.. ఓ స్కూల్‌లో జాయిన్ చేయించారన్నాడు. కాకపోతే తాను ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదన్నాడు. సెలవుల సమయంలో హాస్టల్ నుంచి పారిపోయానని.. ఆతర్వాత అక్కడికి వెళ్లలేదన్నాడు.


నాని

# 'ది ప్యారడైజ్' సెట్లోకి నాని

'హిట్ 3' విజయం తర్వాత కథానాయకుడు నాని నటిస్తున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ఈ సినిమాని ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా మొదలైన ఈ చిత్ర కొత్త షెడ్యూల్ కోసం నాని సెట్లోకి అడుగు పెట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో దాదాపు 40రోజుల పాటు ఈ చిత్రీకరణ కొనసాగనుంది. గత వారం జరిగిన షెడ్యూల్‌లో హీరో బాల్యానికి సంబంధించిన కీలక సన్నివేశాలు తెరకెక్కించినట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. ఇదొక విభిన్నమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రం. సమాజంలో నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైన ఓ తెగ కథగా ఉండనుంది. నాని ఇందులో తన తెగ కోసం పోరాడే వీరుడిగా శక్తిమంతమైన పాత్రలో.. విభిన్నమైన లుక్‌తో అలరించనున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. దీనికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు .. ఎంతో భయపడ్డా: ఆమిర్ ఖాన్



తాను నటించిన 'ఖయామత్ సే ఖయామత్ తక్' విజయం అనంతరం అండర్ వరల్డ్ నుంచి తనకు ఆహ్వానం అందిందని బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తెలిపారు. అంతేకాకుండా తాను పరోక్షంగా బెదిరింపులు కూడా ఎదుర్కొన్నానని చెప్పారు. ఆ సమయంలో ఎంతో భయపడ్డానన్నారు. "1990ల్లో అండర్ వరల్డ్ నుంచి ఆహ్వానం అందింది. దుబాయ్ వేదికగా నిర్వహించనున్న పార్టీలో పాల్గొనమన్నారు. అండర్ వరల్డ్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు నా ఇంటికి కూడా వచ్చారు. వాళ్లు ఎవరు? నన్ను ఎవరు పిలిచారు? అనే విషయాలను ఇప్పుడు చెప్పాలనుకోవడం లేదు. పార్టీకి నన్ను తీసుకువెళ్లడానికి వాళ్లెంతో ప్రయత్నించారు.

**సాయం చేయమంటూ రోడ్డుపై ఏడ్చేశా: 'దసరా' విలన్**

ఎంత డబ్బు కావాలన్నా ఇస్తామన్నారు. ఏం కావాలన్నా చేసి పెడతామన్నారు. ఎందుకంటే, నేను ఆ కార్యక్రమంలో పాల్గొంటానని వారు అప్పటికే ప్రకటించేశారు. కాబట్టి అది తమ పరువుకు సంబంధించిన విషయమన్నారు. నేను మాత్రం వాళ్ల మాటలకు ఏమాత్రం తలొగ్గలేదు. కావాలంటే కాళ్లు, చేతులు కట్టేసి బలవంతంగా తీసుకువెళ్లండి. అక్కడికి రావడం నాకే మాత్రం ఇష్టం లేదని చెప్పా. ఆ తర్వాత వాళ్లెప్పుడు నన్ను సంప్రదించలేదు. నా జోలికి రాలేదు. కానీ సమయంలో నేనెంతో భయపడ్డా. 'వాళ్లతో మనకెందుకు? వాళ్లు చాలా పవర్‌ఫుల్' అని నా తల్లిదండ్రులు కూడా కంగారుపడ్డారు. నేను నా కంటే కూడా నా భార్యాపిల్లల గురించే ఆలోచించా" అని ఆమిర్ ఖాన్ తెలిపారు.అనంతరం ఆయన సల్మాన్ ఖాన్‌తో అనుబంధం గురించి మాట్లాడారు. "సల్మాన్ ఖాన్ నేను గతంలో 'అందాజ్ అప్నా అప్నా' కోసం కలిసి వర్క్ చేశాం. ఆ సినిమా షూటింగ్‌కి సల్మాన్ ఎప్పుడూ టైమ్‌కి వచ్చేవాడు కాదు. దాంతో మా మధ్య సరిగ్గా మాటలు ఉండేవి కాదు. తను ఇతరులతో కలవడనుకున్నా. నా మొదటి భార్య రీనా దత్తా నుంచి విడిపోయినప్పుడు నేనెంతో కుంగుబాటుకు లోనయ్యా. అప్పుడు సల్మాన్ నన్ను కలవడానికి మా ఇంటికి వచ్చాడు. చాలా సేపు మేమిద్దరం మాట్లాడుకున్నాం. ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. అలా మా మధ్య స్నేహం ఏర్పడింది" అని చెప్పారు.